# ధర్మమా? కళ్ళు మూసుకో!

* రచన : శ్రీ కోరా భావనానాషి, బి.ఏ. *

సోఫాలో కూర్చొని ఏదో వీక్లీ చదువుకుంటున్న కరుణను వెనుకగుండా వాటేసుకుంటూ హాయ్! ఆంటీ! అంది అనిత.

హల్లో అనితా! ఏమిటీ, ఉత్తరం పత్తరం లేకుండానే వచ్చేశావ్, విశేషమేదో ఉన్నట్లుందే, కూడా ఉజ్వల రాలేదా ఏమిటీ!

లేదాంటీ.

ఏదైనా పిక్‌నిక్‌కు వెళ్ళదలచారా డబ్బు అవసరమై ఉంటుందనే ఉద్దేశంతో అడిగింది డాక్టర్ కరుణ.

అబ్బే! అలాంటిదేమీ లేదాంటీ!

మౌనంగా ఉన్న అనితను చూసి ఆ! ఉజ్వల ఆరోగ్యం బాగుంటుందా? అంది కరుణ.

ఓ! దానికేం. గుండ్రాయిలా బాగానే ఉంది.

మరి... ఇంతకూ నువ్వొచ్చిన పనేమిటో చెప్పావు కాదు.

మరే... మరే... నువ్వు తప్పని సరిగా చేస్తానని మాటిస్తే...

పిచ్చిపిల్లా! నామీద నీకా అనుమానమెందుకొచ్చింది? నాకు నువ్వూ, ఉజ్వలా వేరు కాదు,

ఛ! ఛ!! అలాని కాదు.

ఒక్క నిమిషంపాటు మౌనం.

మీరు తప్పకుండా ఒప్పుకుంటానని మాటిస్తే...?

ఇవ్వకపోతే!

ఇక ముందు నేను మీ ఇంటికి రానే రాను.

ఆశ్చర్యపోయింది కరుణ.

అనితా...! ప్రామిస్ చేస్తున్నాను. చెప్పు అంది డాక్టర్ కరుణ.

నాకో ఫ్రెండ్ ఉన్నది ఆమె అనుకోని పరిస్థితుల్లో శీలం కోల్పోయింది ఆమెకు...

అబార్షన్ .... చెప్పటం ఆపి కరుణవైపు చూసింది అనిత.

ఆమె మొహంలో రంగులు మారటం గమనించింది అనిత.

ప్లీజ్, ఆంటీ! నువ్వెట్లాగైనా ఆమెకు అబార్షన్ ...

అనితా! గంభీరంగా ఉన్నాయి కరుణ పలుకులు.

విచ్చలవిడిగా తిరిగి, ఉద్రేకంలో శీలం కోల్పోయిన వారికి అబార్షన్స్ చేయటం నా మనస్తత్వానికి పూర్తిగా విరుద్ధం. నేనలాంటి కేసులు టేకప్ చేయనని తెలిసికూడా నీవు అలాంటి పని చేయమని అడగటం అర్థంలేని పని.

పేరు ప్రతిష్టలు గల కుటుంబంలోని పిల్ల

అందుకే ఆ దూకుడు.

వేరొక చోటకు వెళ్తే ఆ కుటుంబ పరువు మంటకలుస్తుంది.

గంగలో కల్వనీ, మనకేమిటీ?

ఆమె చావటానికైనా ఇష్టపడ్తుంది కానీ వేరొక డాక్టర్ వద్దకు వెళ్ళదట

TRADE MARK
PANJU TEX

మన్నికకు, అహ్లాదానికి...
పంజు టెక్స్ వారి
* మాస్టర్ * ఫాంటెక్స్
ఫైన్ బనియన్లనే వాడండి.
ఆంధ్రా మరియు, ఒరిస్సా ఏజెంట్లు:—
దుర్గా ఏజెన్సీస్ పి. బి. నెం. 84, విశాఖపట్నం-4.

కె. పి. జి. వారి అపూర్వ కానుక!!

* రాజు ఇజిప్షిన్ * టిప్‌టాప్ స్లైన్.
* గోరా ఇజిప్షిన్ * చిల్డ్రిన్
* గోల్డెన్ డాలర్ * కె. పి. జి. ఇంటర్‌లాక్

మరియు ఇతర రకాలకు ప్రసిద్ధి చెందిన పేరు

"కె. పి. జి."

—: తయారించువారు :—

K. P. G. Knitting Co.

4/2. Harvey Road : : TIRUPUR-638602

చూసీ...

ఆంటీ!...

నే నెప్పటికీ ఈ పని చేయలేను, అది నా నియమం, వృత్తి ధర్మం. చేజేతులారా పుట్టబోయే పసికందును చంపలేను అని కూర్చొన్న చోటునుండి చరచరా లేచి లోపలికెళ్ళింది కరుణ.

వెంటనే అనిత వాకిలి బయట నిల్చున్న ఉజ్వలను కరుణ వద్దకు లాక్కెళ్ళి ఇప్పుడు చెప్పండి - మీ పరువూ ప్రతిష్టలు గంగలో కలుస్తారా? తూతుర్ని చంపుకుంటారా?... ఊ... చెప్పు ఆంటీ!!

నిశ్చేష్టురాలైంది కరుణ.

తను నియమానికే కట్టుబడి ఉండాలనుకుందో, పుట్టబోయే ప్రాణిని కాపాడటం తన వృత్తి ధర్మమని అనుకుందో, అది ఈనాడు...

పుట్టబోయే ప్రాణిని కాపాడటం కోసం పరువు, ప్రతిష్ట అంతకన్నా ముఖ్యమైన ఇరవై సంవత్సరాలనుంచి పెంచుకున్న నా ఉజ్వలను వదులుకోలేను. ఈ విషయం నాకూ, అనితకు తప్ప మరొకరికి తెలియటానికి వీల్లేదు.

మమ్మీ! అంటూ ఉజ్వల కరుణను కౌగలించుకుంది.

అనిత కళ్ళవెంట నీళ్ళు రాలాయి. ముందు కర్తవ్యం సులభమయింది కరుణ నియమం మట్టిలో కలిసింది.

"తాతయ్య ప్రేమలీలలు"

శ్రీ ఎం. ఎస్. రెడ్డిగారు కౌముది ఆర్ట్స్ పతాకం క్రింద సమర్పిస్తున్న "తాతయ్య ప్రేమలీలలు" వర్ణచిత్రం షూటింగు శరవేగంతో జరుగుతున్నది. నూతన సంవత్సరం జనవరి 8న ప్రారంభించబడిన ఈ చిత్రం ముప్పాతిక పై పూర్తయింది.

అన్ని వర్గాల ప్రజలను ఆకర్షించేలా ఈ చిత్రాన్ని రూపొందించి, తమ అపూర్వకానుకగా అందజేయాలని శ్రీ ఎం. ఎస్. రెడ్డిగారు సంకల్పించారు.

ప్రముఖ దర్శకుడు శ్రీ బి. వి. ప్రసాద్ దర్శకత్వంలో శోభాయమానంగా ముస్తాబయ్యే ఈ చిత్రంలో - చిరంజీవి, గీత, చక్రపాణి, దీప, నూతన ప్రసాద్, సీను, బాలయ్య, సుధ, హరిప్రసాద్, సుమలత, మాడా, కల్పనా రాయ్, కె. వి. చలం, సి. హెచ్. కృష్ణమూర్తి మున్నగు నటీనటులు పాల్గొంటున్నారు. రచన: మల్లెమాల కథ: గోవిందరాజు సీతాదేవి. కెమెరా: పి. యస్. ప్రకాష్. కూర్పు: మార్తాండ్. కళ: బి. చలం. ప్రెస్ రిలేషన్స్: శ్రీకృష్ణ.